# లార్డ్ ఆఫ్ లైఫ్ మినిస్ట్రీస్

పోస్ట్ బాక్స్ నెం. 2007, ఫైర్ ఫాక్స్. వి.ఏ. 22031.


## సిద్ధముగా ఉండు (Be Ready)

జాయిస్ మోరిస్ By Joyce Morris 03/01/2003

సుమారుగా రెండు వారముల క్రితం దేవుడు మాట్లాడి చెప్పినదేమనగా ఆయన తీర్పును తీసుకువస్తున్నాడు. ఆత్మలో నింపబడి క్రీస్తుకు అవకాశమిచ్చిన ప్రతిసారి ఆయన న్యాయాన్ని జరిగిస్తున్నాడు. తీర్పు అనగా దిద్దుబాటు. ఈ దిద్దుబాటు భూమి మీద మార్పును తీసుకువచ్చును. ఈ ప్రపంచంలో మరియు ఈ భూమిమీద జరుగుచున్నటు వంటి విషయాలపై తీర్పు తీర్చడానికి దేవుడు ఆయన పరిశుద్ధులను వాడుకుంటున్నాడు.

రెండు వారముల క్రితం దేవుడు మాతో మాట్లాడినప్పుడు మేము చాలా ప్రోత్సాహపరచ బడ్డాము. సద్దాం హుస్సేన్ విషయంలో దేవుడు తీర్పు తీర్చాడు. పాత నిబంధనలోని హామాను విషయంలో దేవుడు తీర్పు తీర్చాడు. హామాను మీద తీర్పు తీర్చవలసిన దేవుని సమయం వచ్చినప్పుడు దేవుడు ఉరికంబాన్ని తారుమారు చేసి హామాను మీదికి తీసుకు వచ్చాడు. హామానుకు జరిగినట్లుగానే సద్దాం హుస్సేన్ విషయంలో జరిగిందని దేవుడు మాట్లాడియున్నాడు. ప్రజలకు స్వేచ్ఛనివ్వబోతున్నానని కూడా దేవుడు చెప్పియున్నాడు. ఇప్పుడు జరుగుచున్న వాటినుండి ప్రజలు ఆత్మలో స్వేచ్ఛను అనుభవిస్తున్నట్లుగా మనం చూస్తున్నాము. కొన్ని నెలల క్రితం రిచ్‌మన్డ్ నుండి వచ్చిన ఒక సహోదరుడు ఒక ప్రవచనాన్ని తీసుకు వచ్చాడు. మేమందరము ఒక టీమ్ గా పాకిస్తాన్ మరియు ఇరాక్ వెళ్లినప్పుడు ఈ విషయం జరిగింది. ఆ సమయంలో ఆ ప్రవచనం ద్వారా దేవుడు మాట్లాడిన దేమనగా పాకిస్తాన్ లో ఒక వేరు ఉంది, అక్కడ ఒక చెట్టు ఉంది దాని వేరులు చాలా లోతుకు వెళ్లిపోయాయి కాని దేవుడు దానిని తీసివేయ బోతున్నాడు. కొంతమందితో డీల్ చెయ్యడానికి దేవునికి అవకాశమిచ్చి గత కొన్ని నెలలుగా ఆయన పనిని మా ద్వారా ఆయన కొనసాగిస్తున్నాడు. ఒక రాత్రి దేవుడు మమ్ములను ఆత్మీయ లోతులోనికి తీసుకువెళ్లాడు. మేము పాకిస్తాన్‌లోను మరియు ఇరాక్‌లోను ఉన్నాము. ఆ దేశములో వేరు వేరు వస్త్ర ధారణతో ఉన్నవారిని చూశాము మరియు వారు మాట్లాడుకొనుట వినగలిగాము. దేవుడు యేదో ఒక విషయాన్ని చేశాడని మాత్రం మేము తెలుసుకున్నాము కాని దానికి సంబంధించిన డీటైల్స్ మాత్రం దేవుడు మాకు చూపించలేదు ఆయన ఎప్పుడూ అలా చూపించడు. ఆ సమయంలో మాకు ఉన్న ఎనర్జీ అంతా అయిపోయింది. అక్కడ జరగబోతున్న విషయాన్ని గురించి దేవుడు తెలియచేస్తున్నాడని నేను గ్రహించాను. అది న్యూస్‌లో కూడా వస్తుంది అని ఆయన చెప్పిన మాటను కూడా నేను గుర్తు చేసుకున్నాను. దేవుడు ఆ శుక్రవారం రాత్రి తీర్పును తీసుకువచ్చి యున్నాడని నేను గ్రహించాను మరియు శనివారం ఒక ప్రకటన చేయబడింది అది యేమనగా బిన్ లాడెన్‌తో ఉన్న నాయకులలో ఒక నాయకుడు పట్టపడ్డాడని ప్రకటించబడింది. దేవుడు భూమి మీద సంచరిస్తూ తీర్పును తీసుకువస్తున్నాడు. ఆయన తీర్పును బట్టి ఆయనకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. మనమందరము కలసి సమావేశమవ్వడానికి దేవుడు పిలిచినప్పుడు అది చాలా ప్రాముఖ్యమైనదిగా ఉంటుంది ఎందుకంటె క్రీస్తు ఆలోచనలు మనకు ఇచ్చి ప్రభువు మనద్వారా పరిచర్య జరిగిస్తాడు. మనము దేవుడు వాడుకునే పరికరాలము. మహిమ ప్రభావములు క్రీస్తుకే కలుగును. మీరు దానిని అర్థం చేసుకోవాలని నేను కోరుచున్నాను. తండ్రియైన దేవుడు ఆయన సమయంలో ఆయన చేస్తున్న ప్రతి కార్యము కూడా ఈ భూమి మీద తీర్పును తీసుకురావ డానికి చేసేదే.

దేవుడు ఈ దినాన్న ఒక ప్రాముఖ్యమైన అంశాన్ని నా హృదయంలో పెట్టాడు. సహజంగా ఉన్న విషయాలను మీరు అర్థం చేసుకున్నట్లయితే ఆత్మీయమైన విషయాలను కూడా అర్థం చేసుకొనగలరు. గత కొన్ని నెలలుగా యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలోని న్యూస్ ఏజెన్సీస్ వారు మేము అలెర్ట్‌గా ఉన్నాము అని చెప్తూ ఉండడం మీకు తెలుసు.

మేము అలెర్ట్‌గా ఉన్నాము అనే మాటను ఈ మధ్యకాలంలో ఎన్ని సార్లు చెప్పారో నాకు తెలియదు. తరువాత వారు ఆరెంజ్ అలెర్ట్‌కి అప్‌గ్రేడ్ చేశారు. ఎరుపు రంగు హై అలెర్ట్‌కి సూచన. అక్కడ మొదట సహజమైనదియు మరియు తరువాత ఆత్మీయమైనది ఉంది. వారు ప్రతి ఒక్కరికి సిద్ధపడి ఉండండి అని చెప్తూ ఉన్నారు. ప్రతి ఒక్కరు తమ తమ సామాగ్రిని తీసుకుని ఎవరికి వారే సిద్ధపడుతున్నారు. యునైటెడ్ స్టేట్స్ సంవత్సరాలుగా స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను ఎంజాయ్ చేస్తూవుంది. ఈ దేశానికిచ్చిన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను బట్టి మాట్లాడుటకు మాకున్న స్వేచ్ఛను బట్టి మేము ఆనందిస్తున్నాము. ఇలాంటి స్వాతంత్ర్యాన్ని మేము కలిగియున్నప్పటికి మా దేశ చట్టాన్ని అతిక్రమించేటటువంటి ప్రజలు కూడా మా దేశములో ఉన్నారు. ఇలాంటి వారిని బట్టి అనేక మందిప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారు. మా దేశములో మేము కలిగియున్న స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను అర్థం చేసుకోవడం అనేది చాలా అద్భుతమైన విషయం. నీవు వేరే దేశానికి వెళ్లి అక్కడ నివాసముచేసి అక్కడ పరిస్థితులను అనుభవించినప్పుడు మాత్రమే ఈ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను నీవు అభినందించగలవు. మనకు ఇవ్వబడినటువంటి ఈ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను తీసుకునే విషయంలో మనలో చాలా మంది అవమానకరంగా భావించిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఎప్పుడూ కూడా వాచ్‌మెన్‌ల వలె అలెర్ట్‌గా, తెలివి కలిగి ఉండాలని మన ప్రభుత్వము చెప్తూ వుంది. ఈ విషయాలన్ని వారు మనకు చెప్తూ ఉన్నారు. మనకు ఇక్కడి ప్రభుత్వము కంటె ఉన్నతమైన ప్రభుత్వమొకటి ఉంది, అది దేవుని రాజ్యము. తండ్రియైన దేవుడు యేమి చెప్పుచున్నాడో అది మేము వినాలని ఆశపడుచున్నాము. ఈ క్షణం, ఈ రోజు ఆయన యేమి మాట్లాడబోవుచున్నాడో మేము తెలుసుకోవాలని ఆశపడు చున్నాము. ఈ రోజు నేను మీకొరకు ఒక మాటను తీసుకువస్తున్నాను. ఆ మాట యేమనగా'' **సిద్ధముగా ఉండుము**'' సిద్ధముగా ఉండండి అని ప్రభువు మనందరికి చెప్పుచున్నాడు. యేమి సిద్ధపడి ఉండాలి? ఎలా సిద్ధపడి ఉండాలి? ఈ క్షణమే మనకు మనముగా సిద్ధపడి ఉండాలని ప్రభువు ఎందుకు మనకు చెప్పుచున్నాడు? దేని గురించి ఆయన మాట్లాడుచున్నాడు? మనము యేమి అర్థం చేసుకోవాలని ఆయన కోరుచున్నాడు? మనము యేమి తెలుసుకోవాలని ఆయన కోరుచున్నాడు? గ్రాండ్ ఫైనల్ చోటుచేసుకోబోతోంది, దాని గురించి మనము తెలుసుకోవాలని ప్రభువు చెప్పుచున్నాడు. ఏ మానవుడు కూడా ఈ గ్రాండ్ ఫైనల్ జరగకుండా ఆపలేడు. ప్రపంచవ్యాప్తంగా జరుగబోయే ఈ గ్రాండ్ ఫైనల్‌కు మనము సిద్ధపడాలని ప్రభువు కోరుచున్నాడు. యేమి జరుగబోతుందో దానిని అవగాహన చేసుకోవడానికి అవసరమైన ప్రతి సూచనను ఆయన మనకిచ్చియున్నాడు. సిద్ధపడి ఉండుటను గూర్చిన అర్థమును, సిద్ధపడి ఉంటే యేమి జరుగుతుంది, యేమి అవార్డు ఇవ్వబడుతుంది అనే అంశాలను నేను మాట్లాడాలని ఆశపడుచున్నాను. గత రెండు వారాలుగా దేవుడు ఈ మాటను స్థిరపరచాడు. ఈ దినము కూడా దేవుడు నా హృదయంలో ఈ మాటనే ఉంచాడు. ఇది సత్యము అని నాకు తెలుసు. దేవుని ఆత్మ యేమి చెప్పుచున్నాడో దానిని మనం వినడం అనేది చాలా ప్రాముఖ్యమైన విషయం కాబట్టి దేవుని వాక్యానికి మన ఆత్మీయ చెవిని ఇచ్చినట్లయితే మనము ఎప్పుడూ చూడనటువంటి దేవుని ప్రత్యక్షతను మనము అనుభవించగలము. యేసుక్రీస్తు పశువుల శాలలో మొట్టమొదటి సారిగా ప్రత్యక్ష మయ్యాడు. ఆయన ప్రత్యక్షతలలో మరొకటి పస్కా పండుగ. పెంతెకొస్తు పండుగనాడు ఆయన ప్రత్యక్షత మనకు తెలుసు. ఇది ఆయన రెండవ ప్రత్యక్షత. ఆయన మూడవ ప్రత్యక్షత గుడారాల పండుగ, ఇది భౌష్యత్తులో జరిగేది కాదు, ఆయన ప్రజల మధ్య ఆయన ఇప్పుడు పనిచేస్తూ ఉన్నాడు. ఆయన ప్రజల మధ్య ఆయన ప్రభువుగా వస్తున్నాడు. ఆయన మేఘాలలో వస్తున్నాడు. ఆకాశంలో కనబడే తెల్లని మేఘాలను గురించి ఆయన చెప్పడం లేదు, ఆయన మాట్లాడుచున్న మేఘాలు ఎవరనగా ఆయన ప్రజలే. ఎవరైతే ఆయన స్వారూప్యములోనికి మార్చబడటానికి ఇష్టపడతారో వారే ఆయన మేఘాలు, ఆయన ప్రభావము వారిద్వారా కనపరచబడుతుంది. ప్రభువు రాక కొరకు సిద్ధపడే ప్రజలకు ఆయన ఇచ్చే ప్రతిఫలమును గురించి మేము మీతో పంచుకోవాలని ఆశపడుచున్నాము. రాబోయే పెండ్లికుమారునికొరకు పెండ్లి కుమార్తె సిద్ధపడవలసిన దినము ఇదే. మన హృదయాలను ఎప్పుడో సిద్ధపరచుకోండి అని చెప్పడం లేదు గాని ఆ సమయము ఇప్పుడే అని ప్రభువు చెప్పుచున్నాడు. దేవుడు ఒక స్టేజ్‌ను కలిగియున్నాడు, ఇప్పటికే ఆ స్టేజ్ మీద

ఆయన కుమారులను సెట్ చేసి ఉంచాడు. ముసుగు తీసే సమయము ఆసన్నమైనది అప్పుడు ఈ మొత్తం ప్రపంచం క్రీస్తు ప్రత్యక్షతను చూడబోతుంది. ఆయన శక్తిని, మహిమా ప్రభావములను అందరూ చూసేట టువంటి ప్రత్యక్షత (ఇది ఆయన శక్తి, మహిమా ప్రభావముల యొక్క ఓపెన్ మానిఫెస్టేషన్) జీవనదికి అవతల నిద్రించినవారిలో పదివేలమంది పరిశుద్ధులతోను భూమిమీద ప్రభువు కొరకు సిద్ధపడిన వారితోను ఆయన వచ్చును. ఆయన పరిశుద్ధులను తీసుకొని మహిమా ప్రభావముతో ఆయన వచ్చునప్పుడు భూమిమీద మనుష్యుల ందరూ చూడవలసిన గ్రాండ్ ఫైనల్ అది.

మనం సిద్ధపడవలసిన దినం ఇదే. సహజంగా దేశంలో యేమి జరిగినా దానికొరకు ప్రతి ఒక్కరూ సిద్ధపడి ఉండాలని ప్రభుత్వం చెప్తుంది. ప్రభుత్వం వారు ఆ విధంగా చెప్పుచున్నారు కాని దేవుడు దానికి వ్యతిరేకంగా చెప్పుచు న్నాడు. సూర్యుడు, చంద్రుడు మరియు నక్షత్రాలలో చోటుచేసుకునే పరిస్థితులను గురించి దేవుడు ముందుగానే కొన్ని గుర్తులను మనకు చెప్పియున్నాడు అవి ఇప్పటికే నెరవేర్చబడుచున్నాయి. ఈ విధంగా నెరవేర్చబడుచున్న విషయాలలో ఒకటి ఓజోన్ పొర. దానిగురించి మా మరొక న్యూస్‌లెటర్‌లో ఉంది, దానిని మీరు తీసుకుని చదువవచ్చు. దేవుడు సూర్యునివంటివాడు అని బైబిలు చెప్తుంది. కీర్తనల గ్రంథంలో ఆయన సూర్యుడు మరియు కేడెము అని చెప్పబడింది. యేసుక్రీస్తును గురించి ఈ విషయం చెప్పబడింది. ఆయన వెలుగు ఆయన ప్రభావము సహజ సూర్యుని యొక్క మొత్తం బలమెంతో దానికి సమానమైనటువంటిది. ఆయన మహిమలోనికి నిన్ను మార్చుచున్నాడు కాబట్టి నీవు ఆ సంపూర్ణ మహిమలో ఉంటావు. ఇది ఆయన నీకిచ్చే ప్రతిఫలము. సామెతలు 4:18 లో ఈ విధంగా ఉంది, **వట్టవగలు వేకువ వెలుగు తేజరిల్లునట్లు నీతిమంతుల మార్గము అంతకంతకు తేజరిల్లును. యాంప్లిఫైడ్ బైబిల్ లో ఈ విధంగా ఉంది. నీతిమంతుల మార్గము (అనగా నీతి విషయంలో రాజీపడని విధానము) వట్టవగలు వేకువ వెలుగు తేజరిల్లునట్లు(స్వచ్ఛము మరియు ప్రకాశవంతమైనదిగా) అంతకంతకు తేజరిల్లును(సంపూర్ణ మహిమను చేరుకొనేంత వరకు)**

దేవుడు చెప్పేది యేమిటి అనగా నిన్ను విడిపించిన విధానము, నీ జీవితంలో ఆయన తీసుకువస్తున్న మార్పునుబట్టి ఆయన నామానికి మహిమ కలుగునట్లుగా నీవు ఇంకను పరిపూర్ణతలోనికి తీసుకుని రావడానికి నీలో ఉన్న ఆయన వెలుగును అధికము చేయును. మనము ఆయన సంపూర్ణతలోనికి ఇంకనూ రాలేదు. ఆయన సంపూర్ణతలోనికి మనము వచ్చినప్పుడు ఆయన వెలుగు తప్ప మరేమియు ఉండదు. ఆయన సంపూర్ణతలోనికి మనము తీసుకొని రాబడినప్పుడు మన మనస్సులో చీకటికి చోటు ఉండదు, క్రీస్తుకు వ్యతిరేకమైన ఆలోచన మనలో ఉండదు. ఈ విధమైన స్థితిలోనికి మనలను తీసుకొని రావడానికే దేవుడు మనలను మారుస్తూ ఉన్నాడు ఎందుకనగా ఆయన ఈ లోకమునకు వెలుగై యున్నాడు. ఆయన లోకమునకు వెలుగై యున్నట్లుగా మనము లోకమునకు వెలుగై యున్నాము. దేవుడు నీలో మార్పును తీసుకువస్తున్న ప్రతిసారి నీలో ఉన్న ఆయన వెలుగు అధికం (తేజరిల్లును) చేయబడుతుంది. దేవుడు మనలో తీసుకువస్తున్న ఆయన మహిమ మోషే మహిమ లాంటిది కాదు. మోషే మహిమ మోషే సీనాయి కొండమీద దేవునితో 40 పగళ్లు 40 రాత్రులు గడుపుట ద్వారా వచ్చినది. మోషే ధర్మశాస్త్రానికి సాదృశ్యముగా ఉన్నాడు. కాని మనము సీయోను కొండమీద ఉన్నాము. ఆయనతో 40 దినాలు గనుక మనము గడిపినట్లయితే నిజంగా మనము ప్రకాశిస్తాము. మోషే దేవునితో 40 దినాలు గడిపి ఇశ్రాయేలీయుల దగ్గరికి వచ్చినప్పుడు ఆయన ముఖము ప్రకాశించింది. ఆ ప్రకాశమును ఇశ్రాయేలీయులు చూడలేకపోయిరి. దేవుని సన్నిధిలో దేవునితో సహవాసము చేయడాన్ని బట్టి మోషేలో దేవుని వెలుగు ప్రజ్వరిల్లినది. దేవుని పది ఆజ్ఞలయినటువంటి ధర్మశాస్త్రాన్ని మోషేకివ్వడాన్ని బట్టి మోషే వైపు వారు చూడలేకపోయారు. మనము ఇప్పుడు సూర్యుడు మరియు ఓజోన్ పొరను గురించి మాట్లాడుకుందాం. సూర్యుడు అంతకంతకు తేజరిల్లుతున్నాడు. సూర్యుని నుండి అధికమైన వేడి బయటకు వస్తుంది. భూమి మీద దేవుని ప్రభావము అధికమవడానికి ఇది సాదృశ్యముగా ఉంది. ఎవరైతే వారి జీవితాలలో క్రీస్తుకు అవకాశమిచ్చి వారి మార్పును కోరుకుంటారో లేక క్రీస్తువలె జీవించడానికి అవకాశమిస్తారో అలాంటి ప్రజలే ప్రభువు రాకడకు ఒక గుర్తుగా ఉన్నారు. అందుకొరకే ప్రభువు ఆయన రాకడ కొరకు మనలను

సిద్ధపరుస్తున్నాడు. ప్రభువు రాకడ కొరకు సిద్ధ పడవలసిన దినము ఇదే. బైబిలు చెప్పుంది, దొంగ రాత్రి సమయంలో వస్తాడని తెలిసి నీవు సిద్ధపడి ఉంటావు. రాత్రి అనగా ప్రజలు అజ్ఞానములో జీవించడం. వారు సత్యములో జీవించరు. చీకటి అనగా అజ్ఞానము, చీకటి అనగా అసత్యము. ప్రజలు అజ్ఞానములో జీవిస్తూ, శరీర స్వభావాన్ని విత్తినట్లయితే చెడు అనే పంటను కోస్తారు. ఆత్మ సంబంధమైన వాటిని విత్తినట్లయితే జీవము అనే పంటను కోస్తారు. ఇది చాలా తేలిక. నీవు ఎంత ఎక్కువ ఆత్మీయతను విత్తుతావో అంత ఎక్కువగా జీవము అనే పంటను కోస్తావు. విడువకుండ నీవు నీ శరీర స్వభావాన్నే విత్తుచున్నట్లయితే చెడు అనే పంటనే కోస్తావు. చీకటి, అజ్ఞానము అనేది మన మనస్సులో ఉంటుంది. మనము శరీర స్వభావముతోనే ఈ లోకములో జీవిస్తున్నట్లయితే మనము ఇంకా సిద్ధపడలేదు, మనము అలెర్ట్‌గా లేము మరియు ఆయన రాక కొరకు కనిపెట్టుట లేదు. ఈ లోకసంబంధంగా జీవించడానికి అవసరమైన వాటికొరకు విచారించకుండా ఆయన రాకడ కొరకు జాగ్రత్త కలిగి మెలకువగా ఉండాలని ప్రభువు చెప్పుచున్నాడు (లూకా 21:34). నీలో ఆయనను ప్రత్యక్షపరచుకునే దినము ఇదే అనే విషయాన్ని నీవు అర్థం చేసుకోవాలని ఆయన కోరుచున్నాడు. మీకు వివరించాలనుకున్న మరొక విషయమేమనగా 1 యోహాను 2:28. ఒక సహోదరుని ద్వారా ఈ వాక్యాన్ని దేవుడు స్థిరపరచాడు. ఆయన రాకడ కొరకు నీవు ఎలా ఉండాలనే విషయాన్ని దేవుడు నీకు చెప్పుచున్నాడు. సిద్ధపాటు అనగా యేమిటో మనము ఎలా సిద్ధపడి ఉండాలో అనే విషయాలను నేను మీకు చూపించాలని ఆశపడుచున్నాను. 1 యోహాను 2:28 కాబట్టి చిన్న పిల్లలారా మీరాయన యందు నిలిచియుండుడి. సిద్ధపాటు కలిగియుండాలంటే ఆయన యందు దాగియుండాలి లేదా ఆయన యందు నిలిచియుండాలి. క్రీస్తునందు నిలిచియుండవలసిన సమయము మరియు దినము ఇదే. 1 యోహాను 2:28 వ వచనాన్ని కొనసాగించినట్లయితే కాబట్టి **చిన్న పిల్లలారా, ఆయన ప్రత్యక్షమ గునప్పుడు ఆయన రాకడ యందు మనము ఆయన యెదుట సిగ్గుపడక ధైర్యము కలిగియుండునట్లు మీరాయన యందు నిలిచి యుండుడి.** నీవు ఆయన యందు నిలిచి యుండకపోయినట్లయితే ఆయన రాకడలో నీవు సిగ్గుపడవలసి ఉంటుంది. ఆయనలో నిలిచియుండుట అనగా ఆయనతో సంబంధము కలిగి, ఆయనతో ఐఖ్యమై, ఆయనతో కలిసి నడుచుటయే ఆయన యందు నిలిచియుండుట. నీయంతట నీవు ఈ విధంగా చేయలేవు అని నీకు తెలుసు కాబట్టి నీవు ఆయన మీద ఆధారపడాలి. నీవు చేసే ప్రతి పనిలోను ఆయన వుండటానికి ఇష్టపడతాడు అనే విషయం నీకు తెలుసు. మనం చేసే ప్రతి పనిలో ఆయన ఉన్నప్పుడు మాత్రమే మనము ఆయనలో నిలిచియుండి మన స్వచిత్తమును దూరపరచగలము. ఆయనతో మనము ఏకమై ఉన్నాము అనే విషయాన్ని మనం అర్థం చేసుకోగలిగినప్పుడు, ప్రతి దినము మన ద్వారా ఆయన చిత్తాన్ని జరిగించడానికి అవకాశమివ్వగలము. మనము ఆయనలో నాటబడినప్పుడు ప్రతి దినము లేచిన వెంటనే ఆయన నాయకత్వాన్ని మరియు ఆయన గైడెన్స్‌ని వెతకడానికి ఇష్టపడతాము కాని మన స్వంత నిర్ణయాలను అనుసరించము. ఆ విధంగా మనము దేవునితో నడిచినప్పుడు మనం ఎక్కడికి వెళ్లాలి, యేమి చేయాలి అనే విషయాలను ఆయనే మనకు బోధిస్తాడు. ఆయనతో ఉన్న సంబంధము మరియు సహవాసములో ఆయనతో ఐఖ్యమై ఒకటిగా ఉన్నటువంటి అనుభూతిని పొందగలము. ప్రతి దినము మన సిలువ నెత్తుకుని మనలను మనం ఉపేక్షించుకుంటాం. మనం ఎక్కడ ఉన్నప్పటికి, మనం ఎక్కడ పనిచేస్తున్నప్పటికి, దేవుని ఉద్దేశ్యమైనటు వంటి ఆత్మల సంపాదన కొరకు మనం ఆయన వెలుగు వలె ఉండాలి. మన ఉద్యోగములో ఏదైనా సమస్యలో చిక్కుకున్నప్పుడు దేవుని యొద్దకు వచ్చి ఆ సమస్యను ఎలా పరిష్కరించు కోవలెనో దేవుని అడగాలి. మనం యేమి చేస్తున్నప్పటికి ఆ పనిలో ఆయన పాలి భాగస్థుడుగా ఉండాలి అనే విషయాన్ని మనం నేర్చుకోవాలి. ఈ విధంగా చేయడం ద్వారా మనం చేసే ప్రతి పనిలోను అభివృద్ధిని చూడగలము, ఆయన లేకుండా మనం యేమి చేయలేము. ఆయన లేకుండా యేమి చేయలేను అనే విషయాన్ని నీవు అర్థం చేసుకోగలిగినప్పుడు ఆయనలో నిలిచి యుండుటను గూర్చి నీవు సులభముగా నేర్చుకోగలవు. 1 యోహాను 2:28-29 **ఆయన ప్రత్యక్షమగునప్పుడు ఆయన రాకడ యందు మనము ఆయన యెదుట సిగ్గుపడక ధైర్యము కలిగి యుండునట్లు మీరాయన యందు**

**నిలిచియుండుడి.** ఆయన నీతిమంతుడని మీరెరిగి యున్న యెడల నీతిని జరిగించు ప్రతి వాడును ఆయన మూలముగా పుట్టియున్నాడని యెరుగుదురు. చాలా మంది శరీర స్వభావాన్ని విత్తినట్లయితే చెడు అనే పంటను కోస్తారు అనే విషయాన్ని అర్థం చేసుకోరు. నీవు ఒక విషయాన్ని చేస్తున్నప్పుడు అది చేయవద్దు అని పరిశుద్ధాత్ముడు నీతో చెప్పిన సంగతి తెలిసికూడా నీవు ఆ పని చేస్తున్నావంటే నీవు దేవుని మాటను వినడం లేదు అనే విషయాన్ని నీవు తెలుసుకోవాలి. దేవుడు పరిశుద్ధుడు గనుక ఆయన మాటను నీవు విన్నప్పుడు ఆయన పరిశుద్ధతను, ఆయనతో దగ్గర సంబంధాన్ని కలిగి జీవించగలవు. నేను మొదటి సారి దేవుని ఆత్మతో నింపబడిన తరువాత నా భర్త తన స్నేహితులతో కలిసి డ్యాన్స్ చేసే చోటికి నన్ను కూడా రమ్మని పిలిచాడు. నేను ఆయనతో కలిసి బార్ కి వెళ్లినప్పుడు నేను అక్కడ ఉండలేక పోయాను. నాలో గొప్ప సంక్షోభము మొదలైంది ఎందుకంటే నేను ఆ ప్రదేశానికి సంబంధించినదానను కాదు. అక్కడ డ్యాన్స్ చేస్తూ ఆనందిస్తున్న వారందరూ దేవునికి సంబంధించిన వారు కాదు వారు ఈలోకానికి సంబంధించిన వారు. ట్యాక్సీ తీసుకు వచ్చినట్లయితే నేను ఇంటికి వెళ్లిపోతాను అని నా భర్తను అడిగాను. దేవుడు నిన్ను పట్టుకున్నప్పుడు ఆయన నిన్ను ఆయన స్వభావములోనికి మార్చడానికి ప్రయత్నిస్తాడు కాబట్టి నీ స్వభావమునకు అక్కడ అవకాశ ముండదు. ఆయన కృప చేత మనము ఆయన స్వభావములోనికి మార్చబడతాము. ఒక సహోదరుడు గ్రీకులో ఉన్న ఒక విషయమును గురించి షేర్ చేసుకున్నాడు, అది చాలా మంచిది అని నాకు అనిపించింది. ప్రత్యక్షమగుట అనే మాట బైబిలులో చాలా లేఖన భాగాలలో చూస్తాము. గ్రీకు పదమును గురించి చూచినట్లయితే ఆ పదము వాడిన సందర్భాలను బట్టి అర్థం మారుతుంది. ఇప్పటి సందర్భములో ఈ గ్రీకు పదము అయినటువంటి ప్రత్యక్షమగుట అనే పదమునకు అర్థము వెలిగించుట, ప్రకాశించుట. దీనిని బలమైన అర్థములో చెప్పాలంటే అంతర్గతముగా ఉన్నది సమాప్తమై బాహ్యంగా ప్రత్యక్షమగుట. ఈయనే నా ప్రియ కుమారుడు ఈయన యందు నేను ఆనందించుచున్నాను అని చెప్పినప్పుడు దేవుడు తన కుమారుడైనటువంటి యేసు క్రీస్తును దేవునికి సాదృశ్యముగా ఈ లోకానికి ప్రదర్శించి చూపించాడు. ఈ కుమారుడే దేవుని మాటగా ఈ మానవాళికంతటికి పరిచయం చేయబడ్డాడు. దేవుడు తన పని సమాప్తమైనప్పుడు మరల ఇదే విధానములో చేయుడానికి సిద్ధపడు తున్నాడు. ఇప్పుడు ఆయన ఫినిషింగ్ టచ్ ఇస్తున్నాడు. మీ విషయం నాకు తెలియదు గాని నేను మాత్రం చాలా ఎక్సైట్ అవుతున్నాను. మనమందరమూ పరీక్షించబడుతూ, శిక్షణ పొందుతూ, సిద్ధపాటు కలిగి యుండవలసిన సమయంలో ఉన్నాము. దేవుడు నీకు ఆయన వాక్యాన్నిచ్చి ఈ లోకానికి ఆ వాక్యాన్ని అందించడానికి నిన్ను పంపించాడు. ఆత్మీయ చెవితో నీవు వాక్యమును విన్నప్పుడు నీవు దానిని గుర్తు చేసుకోగలవు. దేవుడు బయలుపరచడానికి సిద్ధపడుతున్నటువంటి గ్రాండ్ ఫైనల్ ఆయన కుమారుడితో మాత్రమే కాదు ఆయన యందు నమ్మకత్వము కలిగిన ఆయన కుమారులందరితోను ఈ గ్రాండ్ ఫైనల్ జరగబోతుంది. మత్తయి 24:13 అంతము వరకు సహించిన వాడెవడో వాడే రక్షింప బడును. ఎవరైతే అంతము వరకు సత్యము మరియు నమ్మకత్వము కలిగి ఉంటారో వారికి ఆయన అందరి యెదుట బహుమానమును ఇస్తున్నప్పుడు అందరు దానిని చూస్తారు. ఆయన యేమైయున్నాడో దానినే ఆయన బహుమానముగా ఇవ్వబోతున్నాడు. దేవుని మహిమా ప్రభావము ప్రత్యక్షపరచ బడబోతోంది. ఆయన యే సమయంలో ప్రత్యక్షపరచ బడబోతున్నాడో అది ఎవ్వరికి తెలియదు గనుక మనము మెలకువ కలిగి జాగ్రత్తపడాలి. నోవహు దినములలో జరిగినట్టుగానే జరగబోతోంది కాబట్టి సిద్ధపడి ఉండాలి. మీ ఇంటికి ఒక దొంగ వస్తున్నాడు అని మీకు తెలిసినట్లయితే మీరు సిద్ధపడి ఉంటారు. మీ ఇంట్లో ఉన్న యే వస్తువు కూడా దొంగిలించ బడకుండా మీరు కనిపెట్టుకొని ఉంటారు. చాలా కాలం క్రితం మా ఇంట్లోకి ఒక దొంగ రావడానికి దేవుడు అవకాశమిచ్చాడు. అతడు నా కుమారుని వ్యాన్ యొక్క మెగ్నీషియంతో చేయుబడినటువంటి చక్రాలను, వ్యాన్‌లో ఉన్నటువంటి రికార్డ్స్, మిగిలిన అన్ని వస్తువులను దొంగిలించాడు. అతడు మరల వస్తాడని తెలిసి వాళ్ళ నాన్నగారు రాత్రి సమయంలో లేచి మెలకువగా ఉండి దొంగ కొరకు కనిపెట్టేవారు. ఆ విధంగా ఆయన 3 వారాలు రాత్రి సమయంలో నిద్ర మాని కాచుకొని యుండుట వలన ఆయన చాలా అలసిపోయారు, విసిగిపోయారు. ఆయన కొరకు కనిపెట్టే మనము ఆ

విధంగా అలసిపోవడం దేవునికి ఇష్టం కాదు. గలతీయులకు వ్రాసిన పత్రిక 6:9 లొ ఈ విధంగా వ్రాయబడింది, **మనము మేలు చేయుట యందు విసుగక యుందము. మనము అలయక మేలు చేసితిమేని తగిన కాలమందు పంట కొతుము.** ఇది చదువుచున్న మీలో ప్రతి ఒక్కరూ కూడా మీ జీవితంలో ఇలాంటి పరిస్థితుల గుండా వెళుతున్నారని నేను గ్రహించగలను. రోమా 8:18 లో ఈ విధంగా చెప్పబడింది. **మన యెడల ప్రత్యక్షము కాబోవు మహిమ యెదుట ఇప్పటి కాలపు శ్రమలు ఎన్నదగినవి కావని యెంచుచున్నాను.** 3 వారాలు రాత్రులు నిద్ర మాని దొంగ కొరకు ఎదురు చూసినటువంటి ఆయన అలసి పోయి, విసుగుచెంది ఎదురు చూడటం మాని నిద్రపోయాడు. అతడు నిద్రపోయిన రాత్రే దొంగ వచ్చి క్రొత్తగా వేసినటువంటి వ్యాన్ చక్రాలను మరల దొంగిలించుకొని వెళ్లిపోయాడు. దేవునిలో అలసిపోయి, ఆయన నీకేమి అప్పగించాడో దానిని వదలి, వెనుకటి స్థితికి వెళ్లి, నిద్రపోయే సమయము కాదు ఇది. దేవుని కొరకు సిద్దపాటు కలిగి యుండవలసిన దినము. ఆయన రాకడను గురించి సణుగుట మరియు ఫిర్యాదు చేయుట దేవునికిష్టం ఉండదు. ఈ మార్గంలో నిలబడలేను అని నీవు సణుక్కుంటున్నావేమో! సణుక్కునే వారికి తీర్పు తీర్చడానికి ఆయన వస్తున్నాడు. యూదా పత్రిక 14,15 వచనాలు చదవండి. మీరు చదువుకోవడానికి కొన్ని లేఖన భాగాలను మీ కిస్తున్నాను. పైన చెప్పబడిన వాక్య భాగములో ఆయన రాకడను గురించి మాట్లాడుతూ, భక్తి హీనులందరికి తీర్పు తీర్చడానికి వస్తున్నానని ఆయన చెప్పుచున్నాడు.

నీవు నేను మొదట ఆయనలో నిలిచియుండుట ఆయన చూడాలని కోరుచున్నాడు. 1 పేతురు 1:6 లో ఈ విధంగా చెప్పబడింది **ఇందువలన మీరు మిక్కిలి ఆనందించు చున్నారు గాని అవసరమును బట్టి నానా విధములైన శోధనల చేత, ప్రస్తుతమున కొంచెము కాలము మీకు దు:ఖము కలుగు చున్నది** ఎందుకు మనము అంతగా ఆనందించు చున్నాము అనగా 4 వ వచనము **మృతులలో నుండి యేసుక్రీస్తు తిరిగి లేచుట వలన జీవముతో కూడిన నిరీక్షణ మనకు కలుగునట్లు, అనగా అక్షయమైనదియు, వాడబారనిదియు నైన స్వాస్థ్యము మనకు కలుగునట్లు, ఆయన తన విశేష కనికరము చొప్పున మనలను మరల జన్మింప చేసెను.** అనగా మహిమ శరీరమును మనము పొందుకోబోతున్నామని దీని అర్థం. వ్యాధులు, బాధలు లేని శరీరమును మనము పొందుకోబోతున్నాము. మనము పొందుకోబోయే మహిమ శరీరానికి వయస్సు లేదు. మహిమా ప్రభావముతో పునరుత్థానుడైనటువంటి నిర్మలమైన యేసుక్రీస్తు శరీరము వంటి శరీరముగా మన శరీరము మార్చబడుతుంది. ఇది మీ కొరకు, నా కొరకు రిజర్వు చేయబడింది. యేసు క్రీస్తు శరీరము వలె మన శరీరము మార్చబడి నప్పుడు మన వయస్సుతో సంబంధము లేదు, మనము యేసుక్రీస్తు వలె 30 సంవత్సరాల వయస్సుగల వారిలా కనబడతాము. 1 పేతురు 1:5 **కడవరి కాలమందు బయలు పరచబడుటకు సిద్ధముగా ఉన్న రక్షణ మీకు కలుగునట్లు, విశ్వాసము ద్వారా దేవుని శక్తి చేత కాపాడబడు మీ కొరకు ఆ స్వాస్థ్యము పరలోకమందు భద్రపరచబడి యున్నది.** 1 పేతురు 1:6-7 **ఇందువలన మీరు మిక్కిలి ఆనందించు చున్నారు కాని అవసరమును బట్టి నానా విధములైన శోధనల చేత, ప్రస్తుతమున కొంచెము కాలము మీకు దు:ఖము కలుగు చున్నది. నశించిపోవు సువర్ణము అగ్ని పరీక్ష వలన శుద్ధపరచ బడుచున్నది గదా? దానికంటె అమూల్య మైన మీ విశ్వాసము ఈ శోధనలచేత పరీక్షకు నిలిచినదై, యేసు క్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు మీకు మెప్పును మహిమయు ఘనతయు కలుగుటకు కారణమగును.** ఆయన ప్రత్యక్షమైనప్పుడు మీకు ఈ విధమైన ఘనత కలుగుతుంది. ఈ పరీక్ష ద్వారా మీరు శ్రమను అనుభవిస్తున్నప్పుడు, ఆ శ్రమలో కూడా దేవుని యందు ఏ విధమైన భయము, విధేయత కలిగియున్నారో అది ఆయన మీకు చూపిస్తాడు.1 పేతురు 1:8 **మీరు ఆయనను చూడకపోయినను ఆయనను ప్రేమించు చున్నారు. ఇప్పుడు ఆయనను కన్నులారా చూడకయే విశ్వసించుచు, మీ విశ్వాసమునకు ఫలమును, అనగా ఆత్మ రక్షణను పొందుచు, చెప్పనశక్యమును, మహిమా యుక్తమునైన సంతోషము కలవారై ఆయన యందు ఆనందించు చున్నారు.** 1 పేతురు 1:11 **మీకు కలుగు ఆ కృపను గూర్చి ప్రవచించిన ప్రవక్తలు ఈ రక్షణను గూర్చి పరిశీలించుచు, తమ యందున్న క్రీస్తు ఆత్మ క్రీస్తు విషయమైన శ్రమలను గూర్చియు, వాటి తరువాత కలుగబోవు మహిమలను గూర్చియు ముందుగా**

**సాక్ష్యమిచ్చునప్పుడు, ఆ ఆత్మ, ఏ కాలమును ఎట్టి కాలమును సూచించుచూ వచ్చెనో దానిని పరిశుద్ధాత్మ వలన మీకు సువార్త ప్రకటించిన వారి ద్వారా మీ కిప్పుడు తెలుప బడిన ఈ సంగతుల విషయమై, తమ కొరకు కాదు గాని మీ కొరకే తాము పరిచర్య చేసిరను సంగతి వారికి బయలు పరచ బడెను. దేవదూతలు ఈ కార్యములను తొంగి చూడగోరుచున్నారు.** శ్రమలు రెండు రకాలుగా ఉన్నాయి. నీవు క్రీస్తులో ఉన్నప్పుడు క్రీస్తుతోకూడ శ్రమలను భవిస్తావు. కొన్ని సార్లు దేవుడు అగ్నిలాంటి శ్రమలద్వారా నడిపిస్తాడు. దేవుడు ఎలంటి పరిస్థితుల ద్వారా నిన్ను నడిపించినప్పటికి అది నీ చివరి ఫలితము అని నీవు తలంచరాదు. నీవు ఎదుర్కోంటున్న పరిస్థితుల వెనుక ఉన్న విషయాన్ని నీవు చూడగలగేటట్లుగా దేవుడు ప్రయత్నిస్తాడు. నీవు ఎదుర్కోంటున్న పరిస్థితుల్లో కారణము లేకుండ నీవు ద్వేషించబడతావు. అదే యేసుక్రీస్తు యొక్క నిజమైన గుర్తు. క్రీస్తుతో నీకున్న సంబంధము, ఆయనకొరకు నీవు జీవించే జీవితమును చూచి ప్రజలు అసూయ చెందుతారు. దేవుడు నీకనుగ్రహిస్తున్న ఈవులన్నిటిని బట్టి నీమీద అసూయపడతారు. ఇది దేవుని కుమారునికి గుర్తు అనగా నీవు దేవుని కుమారుని అనుసరిస్తున్నావని చెప్పడానికి ఇది ఒక సూచన. మనము అనుభవించే శ్రమలలో ఇది ఒక రకము. రెండవ రకపు శ్రమ మన అవిధేయత వలన వస్తుంది. నీకు నువ్వే దీనిని కొనితెచ్చుకుంటావు. మనలను అగ్నిలాంటి శ్రమలలో ఎప్పుడు ఉంచాలి ఎప్పుడు బయటకు తీసుకు రావాలి అనే విషయం దేవునికి తెలుసు. ఈ రకమైన శ్రమ మనలో ఉన్న వ్యర్ధతలను తీసివేసి, వాటినుండి మనకు స్వేచ్ఛనిచ్చి, మనలను యధాస్థితికి అనగా దేవుని మహిమలోనికి తీసుకు వస్తుంది. యేసుక్రీస్తు సిలువను ఏ విధంగా డీల్ చెయ్యగలిగారు? ఆయన సిలువ వేయబడతారని ఆయనకు తెలుసు. గెత్సెమనే తోటలో ఎంత బాధను అనుభవించ వలసి ఉందో ఆయనకు తెలుసు.

నాజీవితంలో నేను అనుభవిస్తున్నటువంటి శ్రమలను బట్టి దేవుడు నాతో మాట్లాడుచూ "నీవు చెమట రక్తముగా మారేంత శ్రమను నీవు అనుభవించుట లేదుగా" అన్నారు. అందుచేత మనము మన శ్రమలను బట్టి ఫిర్యాదు చేయడానికి మనము సరిపోము. శ్రమలను అనుభవించే సమయంలో స్తుతి చెల్లించే విధానాన్ని అలవరచుకొని, నమ్మకముగా జీవిస్తూ ఆయన రాకడ కొరకు సిద్ధపడాలి. యేసుక్రీస్తు సిలువలో మరణించడం ద్వారా ఈ మానవాళి అంతటికి కూడా తండ్రియైన దేవునితో సమాధానము కలుగుతుంది అనే ఆనందము కారణంగా యేసు సిలువను ఆనందంగా సహించడం జరిగింది. మన దృష్టి మనము అనుభవించే శ్రమల మీద కాక మనము అనుభవించబోయే ఆయన మహిమ కొరకు ఎదురు చూడాలి. యోసేపు ఒక కల కన్నాడు. ఆ కలే అతడు జైలులో ఉన్నప్పుడు గాని అతను ఎదుర్కొనే అన్ని ఇబ్బందికర పరిస్థితులలోను అతనికి బలాన్నిచ్చింది. దేవుడు నీకు ఒక మాటను లేదా ఒక కలను లేదా ఒక ప్రవచనాన్ని ఇచ్చి నీవు ఎదుర్కొనే ప్రతి విధమైన కష్టములోను దాని ద్వారా నీవు బలపరచబడాలని ఆయన ఆశిస్తాడు. 1 పేతురు 5 వ అధ్యాయములో పౌలు సంఘ పెద్దలను హెచ్చరిస్తూ మీకు అప్పగింపబడిన వారిపైన ప్రభువులైనట్టుండక మందకు మాదిరిగా ఉండండి అంటాడు. 1 పేతురు 5:5 **చిన్నలారా, మీరు పెద్దలకు లోబడియుండుడి, మీరందరూ ఎదుటవాని యెడల దీనమనస్సు అను వస్త్రము ధరించుకొని మిమ్మును అలంకరించు కొనుడి. దేవుడు అహంకారులను ఎదిరించి దీనులకు కృప అనుగ్రహించును.** సిద్ధముగా ఉండండి. సిద్ధముగా ఉండడం అంటే దీన మనస్సు అనే వస్త్రము ధరించుకోవడం. 6 వ వచనము కూడా చూచినట్లయితే, **దేవుడు తగిన సమయమందు మిమ్మును హెచ్చించునట్లు ఆయన బలిష్టమైన చేతి క్రింద దీనమనస్కులై యుండుడి.** మిమ్మును హెచ్చించేవాడు ఆయనే. అందరి సమక్షంలో మీకు బహుమానాన్ని ఇచ్చేది ఆయనే. 1 పేతురు 5:7-8 వచనాలు **ఆయన మిమ్మును గూర్చి చింతించుచున్నాడు గనుక మీ చింత యావత్తు ఆయనమీద వేయుడి. నిబ్బరమైన బుద్ధి గలవారై మెలకువగా ఉండుడి, మీ విరోధియైన అపవాది గర్జించు సింహము వలె ఎవరిని మ్రింగుదునా అని వెదకుచూ తిరుగుచున్నాడు.** అనగా క్రీస్తు విరోధి ఆత్మ దేవుని నుండి నిన్ను మరల్చి మరల వెనుకటి శరీర సంబంధమైన జీవితములోనికి నెట్టివేసి, నీవు దేవుని కొరకు ఉపయోగము లేని వ్యక్తిగా మారుస్తాడు. కాబట్టి ఎల్లప్పుడూ మెలకువగా ఉండాలి. ద్రాక్షతోటను పాడుచేసేటటువంటి గుంట నక్కల విషయమై జాగ్రత్త కలిగి ఉండాలి. కొలస్సీయులకు 3:1-4 వరకు మీరు చదవండి. ప్రభువు ప్రత్యక్షమైనప్పుడు

మీకు ఉండవలసిన అర్హతలను గూర్చి తెలుసుకోవాలనుకుంటే కీర్తనలు 15:1, 119:1, 23:1 చూడండి. సిద్ధపాటు కలిగియుండటం, అలర్ట్ గా వుండడం, బహుమానం పొందుకోవడం అనగా యేమిటో మీరు అర్థం చేసుకున్నారని అనుకుంటున్నాను. నీ బహుమానం కొరకు నీవు ఆయన చూపించబోయే తెర మీద ఉంచబడతావు మరియు ప్రపంచమంతా చూడబోయేటటువంటి గ్రాండ్ ఫైనల్‌లో నీవు ఒక భాగ మవుతావు.

శుభవార్త యేమనగా ప్రజలు ఈ విధంగా చెప్పబోతున్నారు **"ఆ కాలమున సీయోనులో నుండి ధర్మశాస్త్రము యెరూషలేములో నుండి యెహోవా వాక్కు బయలు వెళ్లును. జనములు గుంపులు గుంపులుగా వచ్చి యాకోబు దేవుని మందిరమునకు యెహోవా పర్వతమునకు మనము వెళ్లుదము రండి ఆయన తన మార్గముల విషయమై మనకు బోధించును మనము ఆయన త్రోవలలో నడుతము అని చెప్పుకొందురు యెషయా 2:3.** వీరు ఆయన మార్గాలలో ఏ విధంగా నడవవలెనో తెలుసుకుని తర్ఫీదు పొందిన ప్రజలు. దేవుడు వారికిచ్చిన వాక్యాన్ని ప్రతిదినము వారి జీవితాలలో అనుసరించి నడిచే ప్రజలు వీరు. దానియేలు 12:1 లో బుద్ధిమంతులను గూర్చి చెప్పబడుతుంది. భూమిమీద జరిగే ఆపద సమయమును గురించి చెప్పబడింది. దానియేలు 12 :2 **మరియు సమాధులలో నిద్రించు అనేకులు మేల్కొనెదరు, కొందరు నిత్యజీవము అనుభవించుటకును కొందరు నిందలపాలగుటకును నిత్యముగా హేయులగుటకును మేలుకొందురు.** ఇంతకముందు ఎన్నడూ చూడనటువంటి పంటను మనము చూడబోతున్నాము. దేవుడు ఎవరి మనస్సులను మేల్కొలుపుతాడో వారు క్రీస్తు వారి రక్షకుడని తెలుసుకుంటారు. దానియేలు 12:3 **బుద్ధిమంతులైతే ఆకాశ మండలములోని జ్యోతులను పోలినవారై ప్రకాశించెదరు. నీతి మార్గము ననుసరించి నడచుకొనునట్లు ఎవరు అనేకులను త్రిప్పుదురో వారు నక్షత్రము వలె నిరంతరము ప్రకాశించెదరు.** అనగా ఎవరైతే క్రీస్తు జ్ఞానము ననుసరించి నడుచు కుంటారో వారు దేవుని ప్రభావము కలిగి ప్రకాశిస్తూ, నీతి మార్గమును అనుసరించి నడుచుకొనునట్లు అనేకమందిని దేవుని వైపు త్రిప్పుదురు. యేసు క్రీస్తును చూడండి. దేవుడు యేసుక్రీస్తు ద్వారా తన్ను తాను బయలు పరచుకొన్నప్పుడు శరీర సంబంధులైన మనుష్యులు ఆయనకు వ్యతిరేకముగా ఉన్నప్పుడు దేవుని శక్తి ఆయనతో కూడా ఉంది. వారు ఆయన ప్రాణాన్ని తీయడానికి ప్రయత్నించి నప్పటికి దేవుని సమయము వచ్చేంత వరకు ఆయనను ఎవరూ యేమీ చేయలేక పోయిరి. వీటన్నిటిలోను ఆయన రాజ్యాధికారాన్ని ప్రదర్శించాడు. సబ్బాతు దినాన్న స్వస్థతలు చేయడం ప్రారంభించాడు. ఆ దినాన్న స్వస్థతలు చేయడానికి కారణం ఉంది. మనమింకా పరిపూర్ణమైన విశ్రాంతిలోనికి రాలేదు. క్రీస్తు విశ్రాంతిలో మనము నిలిచినట్లయితే భయము, అనుమానము, బాధ మొదలగునవి మన అనుభవములో ఉండవు. మనము ఎప్పుడూ అనుభవించనటువంటి విశ్రాంతిని అనుభవించే స్థలములోనికి దేవుడు మనలను తీసుకువస్తాడు. దేవుని ప్రేమను గూర్చిన ప్రత్యక్షతను ఈ లోకానికి చూపించబోతున్నాడు. ఈ లోకానికి కావలసినది ప్రేమ. ఆయన స్వారూప్యము యొక్క పరిపూర్ణతలోనికి మనము మార్చబడుటయే ఆ ప్రత్యక్షతయై యున్నది. ఆయన స్వారూప్యములోనికి నీవు మార్చబడి నప్పుడు నీవు చూసే విధానములో కాకుండా దేవుడు చూసే విధానంలో ఈ ప్రజలను చూడగలవు. నీవు ఆయనతో ఏకమై ఉన్నప్పుడు నీ మనస్సు అనే కిటికీల ద్వారా ఆయన కన్నులు మాత్రమే చూడగలుగుతాయి. ఏ వ్యక్తిని గూర్చి తీర్పు తీర్చే ఆలోచనలు లేదా నిందించే ఆలోచనలు నీలో వుండక, ఆ వ్యక్తి జీవితంలో ఏ విషయాన్ని సరిచేయాలని పరిశుద్ధాత్ముడు చూపిస్తున్నాడో దానిమీదే నీవు దృష్టి పెడతావు. అన్ని వేళలా, అన్ని విషయాలలోను ఆయనే ఆపరేట్ చేసే స్థితిలోనికి మనలను తీసుకు వస్తున్నాడు. ఆయన కృప ఆయన మంచితనమును బట్టి ఆయన మనలో పని చేస్తున్నాడు. దేవుడు మన ద్వారా తన్ను తాను కనబరచు కుంటాడు. **మన పోలిక చొప్పున మన స్వరూపమందు నరులను చేయుదము** అని ఆయన ఎందుకు అన్నాడు? ఎందుకనగా తన్ను తాను కనబరచు కోవాలని ఆయన ఆశిస్తున్నాడు. మానవుడు అర్థం చేసుకోవడానికి వీలుగా ఆయన రాజ్యాన్ని తెలియచేయాలని మరియు ప్రదర్శించాలని ఆయన ఆశిస్తున్నాడు. ఈ లోకం అంతా కూడా ఆయన రాజ్యాన్ని కలిగియుండాలని ఆయన ఆశిస్తున్నాడు. ఆయన రాజ్యాన్ని ప్రజలకు ఇవ్వడం అనేది ఆయనకు ఎంతో సంతోషం.

సిద్ధముగా ఉండండి. బుద్ధి లేని

ఆ 5 గురు కన్యకల వలె మీరు ఉండక, బుద్ధి కలిగిన 5 గురు కన్యకల వలె ఉండండి. తండ్రితో ఐక్యమై ఉండుటను బట్టి వారి దీపాలలో నూనెను కలిగి, యేసు క్రీస్తు వచ్చినప్పుడు ఆయన కొరకు సిద్ధపడి ఉన్నారు. ఈ నూనె కొనుక్కోవడానికి దొరికేది కాదు. ప్రభువుతో నీకున్న సంబంధాన్ని నీవు అభివృద్ధి చేసుకోవాలి. క్రీస్తుతో నీకు నీ స్వంత అనుభవము ఉండగలగాలి. క్రీస్తుతో నాకు ఉన్న అనుభవమును బట్టి నీవు జీవించలేవు, నీకున్న అనుభవ మును బట్టి నేను జీవించలేను. నీ అనుభవాలనుండి నేను కొంత నేర్చుకోగలను. ఒకరినుండి ఒకరము నేర్చుకోగలము మరియు ఒకరి అవసరత మరొకరికి ఉంది. మనందరిని ఒక టీమ్ గా చేయాలని ప్రభువు ఆశిసున్నాడు ఒక గోల్‌ను చేరుకోవడానికి అందరూ కలసి ఒక అగ్రిమెంట్ చేసుకొనేటప్పుడు మీరు చూసారా? వారు అనుకున్న గోల్‌ని రీచ్ అవ్వడం కొరకు ఒకరితో ఒకరు అంగీకారం కుదుర్చు కుంటారు. అలా అంగీకారానికి వచ్చినప్పుడు అది ఏ ఒక్కరిది కాదు అందరూ కలసి పనిచేయాలి. మనము యేమి కలిగియుం డాలని దేవుడు కోరుకుంటున్నాడో, మనకు యేమి ఇవ్వాలని ఆయన ఆశిస్తున్నాడో అది మనము అర్థం చేసుకోగలగాలి. నీ వారసత్వము యేమిటో, క్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు ఆయన నీకిచ్చే ప్రతిఫలమేమైయుందో దానిని నీవు అర్థం చేసుకోగలగాలి. నీవు పొందబోవు ఆనందము కొరకు నీకున్న పరిస్థితులన్నిటిని సహిస్తూ నీకు నీవుగా సిద్ధపడి ఉండాలి.

ఒకప్పుడు మాకు వ్యాపారము ఉండేది, దానికొరకు క్రైస్తవులను మాత్రమే పనిలో పెట్టుకోవాలనే ఆలోచన నాలో ఉండేది కాబట్టి క్రైస్తవులనే పనిలో పెట్టుకున్నాము. పనిచేయకుండా వారు నిద్రపోయేవారు, నిద్రపోతున్నప్పుడు గనుక మీరు చూసినట్లయితే, మీరే వారికి బాకీ ఉన్నట్లు నటించేవారు. వారికి డబ్బు మాత్రమే కావాలి కాని పని మాత్రం సరిగ్గా చేసేవారు కాదు. అంతా వారికే అప్పచెప్పినట్లుగా వారు భావించేవారు. ప్రభువా యేమి జరుతుంది ఇక్కడ? అని అడిగాను. దేవుని సేవకుడు ఒకాయన మా దగ్గరికి వస్తూవుండేవారు ఆయన అన్నారు జాయిసీ, క్రైస్తవులను పనికి పెట్టుకోవద్దు, దేవుని ఎరుగని ప్రజలను పనికి పెట్టుకో అన్నారు. దేవుని ఎరుగని వారిని పనికి పెట్టుకున్నప్పుడు వారికి దేవుడు తెలియదు కాని వారు చాలా బాగా పనిచేశారు, తరువాత వారిలో కొంతమంది మా పరిచర్య ద్వారా దేవుని తెలుసుకున్నారు. దేవా, నీ ప్రజలలో కొంతమంది సోమరులు ఉన్నారు , ఇశ్రాయేలీయులలో తలబిరుసు గలవారున్నారు అని నీవు అనడంలో ఆశ్చర్యం లేదు ప్రభువా అన్నాను.

దేవుడు నా హృదయంలో ఉంచిన మాట సిద్ధముగా ఉండండి అనే మాటను నేను మీకు చెప్పుచున్నాను. మనము సిద్ధముగా ఉండటానికి అవసరమైన అర్హతలు యేమిటి? మీ మనస్సు చెప్పేది మీరు వినవద్దు. మీ శరీరము చెప్పేది కూడా మీరు వినవద్దు. మాట్లాడకుండా ఉండమని మీ మనస్సుకు చెప్పండి. దేవుని స్వరాన్ని లక్ష్యపెట్టకపోయినట్లయితే మీరు చాలా కోల్పోతారు. మీరు దేవుని స్వరాన్ని విన్నట్లయితే చాలా గొప్ప కార్యము జరగబోతుంది. చాలా గొప్ప సంగతులు చోటుచేసుకోబోతున్నాయి.

హెబ్రీ 10 వ అధ్యాయము- ఇది చాలా సీరియస్ అని చాలా సత్యమైనది అని నాకు తెలుసు. కొన్నిసార్లు దేవుని ప్రజలకంటె జంతువులే స్మార్ట్‌గా ఉంటాయి. మేఘాల వైపు చూడకుండానే తుఫాను వచ్చే సమయమును గురించి ఆవు పసిగట్టగలదు. అది మెల్లగా షెల్టర్‌లోనికి వెళ్లి తుఫాను అయ్యేంత వరకు అందులోనే వుంటుంది. అందుచేతనే దేవుడు అంటున్నాడు, వీటన్నిటిని మీరు చూస్తున్నప్పుడు మీరు నా గదులలోనికి వచ్చి మీ మనస్సు అను తలుపులను మూసివేయాలి. యెషయా 26:20 చెప్పబడిన నా శిక్ష లేదా నా కోపము పోయేంత వరకు బయటకు రావద్దు. జంతువులే ఇంత స్మార్ట్‌గా ఉన్నప్పుడు మనము ఎందుకు వుండలేకపోతున్నాము? ఆయనే మన ఆశ్రయము కావున మనము తెలివి కలిగి క్రీస్తులో నిలిచి యుండవలసిన సమయము ఆసన్నమైనదని నేను తలంచు చున్నాను. హెబ్రీ 10:35 **కాబట్టి మీ ధైర్యమును విడిచిపెట్టకుడి, దానికి ప్రతిఫలముగా గొప్ప బహుమానము కలుగును.** మీకు కలిగియున్న నమ్మకాన్ని ఎవ్వరూ దొంగిలించనీయకుడి అని ఆయన చెప్పుచున్నాడు. క్రీస్తులో మీకు ఉన్న స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను ఎవ్వరూ తీసివేయకుండునట్లు జాగ్రత్తపడండి. హెబ్రీ 10:36-39 **మీరు దేవుని చిత్తమును నెరవేర్చిన వారై, వాగ్దానము పొందు నిమిత్తము మీకు ఓరిమి అవసరమై యున్నది- ఇక కాలము బహు కొంచెముగా ఉన్నది, వచ్చుచున్నవాడు ఆలస్యము చేయక వచ్చును. నాయెదుట నీతిమంతుడైన**

**వాడు విశ్వాసమూలముగా జీవించును గాని అతడు వెనుక తీసిన యెడల అతనియందు నా ఆత్మకు సంతోష ముండదు. అయితే మనము నశించుటకు వెనుకతీయు వారము కాము గాని ఆత్మను రక్షించు కొనుటకు విశ్వాసముగల వారమై యున్నాము.** క్రీస్తుని వెంబడిస్తూ ఆయనతో సంబంధము కలిగియున్న మనము నాశనమార్గమైనటువంటి శరీర సంబంధమైన మార్గము వైపు మన మనస్సులు లాగబడుతున్నప్పుడు దానిని మనము అనుమతించకూడదు. ఒకసారి మనస్సు పూర్తిగా రీస్టోర్ అయినపుడు, శరీరము కూడా పూర్తిగా రీస్టోర్ అవుతుంది. మరొక రెండు లేఖనభాగాలను కూడా చూద్దాం. 2 యోహాను 1:8,9 వచనాలు **వేము మీ మధ్యను నెరవేర్చిన కార్యములను చెడగొట్టుకొనక మీరు పూర్ణ ఫలము పొందునట్లు జాగ్రత్తగా చూచుకొనుడి**. దేవుని నుండి పొందుకున్నటువంటి దేనిని కూడా పోగొట్టుకొనకుండ చూచుకొనుడి. దేవుడు మీకిచ్చిన ఏ సత్యమును కూడా మీరు విడిచి పెట్టకండి. 9 వ వచనము **క్రీస్తు బోధయందు నిలిచియుండక దానిని విడిచి ముందునకు సాగు ప్రతివాడును దేవుని అంగీకరింపని వాడు. ఆ బోధయందు నిలిచియుండువాడు తండ్రిని కుమారుని అంగీకరి ంచువాడు.**